క్లుప్తంగా

22 మందికి కంటి పరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

హిరమండలం: మండలంలోని అంబావల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణంలో అమ్మన్న చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం వైఎస్సార్ కంటి వెలుగు నేతృత్వంలో ఉచిత నేత్ర శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 22 మంది కంటి రోగులకు జెమ్స్ ఆస్పత్రి నేత్ర వైద్యుడు వై.అప్పలకొండ తనిఖీలు నిర్వహించారు. అందులో 9 మందిని కంటి శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ట్రస్టు అధ్యక్షుడు టి.రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేసేవారిపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగంధర్

సరుబుజ్జిలి: వైద్యం కోసం వెళ్లిన రోగులు వద్ద పలు ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు తనిఖీల పేరుతో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏఐవైఎఫ్ నియోజకవర్గ స్థాయి కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా జి.వెంకటరమణ, కార్యదర్శిగా ఎస్.సింహాచలం, సహాయ కార్యదర్శులుగా శివకుమార్, వెంకటేష్, ఉపాధ్యక్షులుగా విజయ్‌కుమార్, రామినాయుడు, కోశాధికారిగా కూర్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు కూల్చివేత



ఆక్రమణలు తొలగించిన రెవెన్యూ అధికారులు

జలుమూరు: ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ తిరుపతిరావు అన్నారు. ఇటీవల యలమంచిలి గ్రామంలో ప్రభుత్వ స్థలాల అక్రమాలపై రెవెన్యూ అధికారులకు సర్పంచ్ మెండ రవి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శనివారం యలమంచిలిలో సర్వే నంబరు 93లో గల ప్రభుత్వ స్థలంలో ఉన్న అక్రమ కట్టడాలను కూల్చివేశారు. రెవెన్యూ పరిశీలకులు సతీష్ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

హామీలన్నీ అమలు చేస్తాం

● బస్సు యాత్రలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

ఎల్.ఎన్.పేట: చంద్రబాబు ప్రకటించిన హామీలన్నీ అమలు చేసేందుకు ప్రాధాన్యం ఇస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. పాతపట్నం నియోజకవర్గంలో చేపట్టిన బస్సు యాత్ర శనివారం హిరమండలం మండలం కల్లట గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కల్లట, పాతపట్నం మండలం కొరసవాడలో జరిగిన బహిరంగ సభల్లో అచ్చెన్న మాట్లాడారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోరి ఇప్పటికే చంద్రబాబు మ్యానిఫెస్టోను ప్రకటించారన్నారు. కల్లటలో అచ్చెన్న జెండా ఊపి బస్సు యాత్ర ప్రారంభించారు. పాతపట్నం నీలమణిదుర్గ అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం మెళియాపుట్టి చేరుకున్నారు. శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్నాయుడు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందళాం అశోక్, మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావు, మాజీ ఎమ్మెల్యేలు కూన రవికుమార్, కలమట వెంకటరమణ, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సాగుకు సాంకేతికతను జోడించాలి

ఎల్.ఎన్.పేట: శాస్త్రవేత్తలు వ్యవసాయ రంగానికి ఉపయోగపడేలా సరికొత్త అలోచనలు చేయాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఎల్.ఎన్.పేట మండలం రావిచెంద్రి గ్రామానికి చెందిన డాక్టర్ సవడాన వెంకటరమణ మెకానికల్ ఇంజినీరింగ్‌లో చేసిన పరిశోధనకు ఆంధ్రాయూనివర్సిటీ ఇటీవల డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతిని క్యాంపు కార్యాలయం వద్ద శనివారం కలిశారు. ఎమ్మెల్యే ఆయనను అభినందించారు. వ్యవసాయం కుటుంబం నుంచి వెళ్లిన మీలాంటి యువ శాస్త్రవేత్తలు రైతులకు మేలు జరిగేలా, వారి అవసరాలను గుర్తించి పరిశోధనలు చేయాలని సూచనలు చేశార



ఆమదాలవలస రూరల్: కొర్లకోటలో ధ్రువపత్రాలు అందజేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



నరసన్నపేట: పంచాయతీ కార్యాలయం వద్ద ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



మెళియాపుట్టి: కొసమాలలో ధ్రువపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

జగనన్న సురక్ష.. ప్రజలకు రక్ష

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందుబాటులోకి తీసుకువచ్చారని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. ఈ కార్యక్రమాన్ని శనివారం ఆమదాలవలస, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల్లోన్ని పలు సచివాలయాల పరిధిలో నిర్వహించారు. 11 రకాల సేవలను ఉచితంగా ప్రజలకు అందజేస్తున్నామన్నారు. లబ్ధిదారులకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



సరుబుజ్జిలి: మతలబుపేటలో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



జలుమూరు: పాగోడులో ధ్రువపత్రాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ



సారవకోట: చిన్నగుజ్జువాడలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



ఆమదాలవలస: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ధ్రువపత్రాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు తమ్మినేని చిరంజీవినాగ్



పొందూరు: మండల కేంద్రంలో ధ్రువపత్రాలను అందజేస్తున్న అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు



పాతపట్నం: సీదిలో ధ్రువపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

సచివాలయ వ్యవస్థతో గ్రామస్వరాజ్యం



రొట్టవలస సచివాలయం ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

● సచివాలయం, ఆర్బీకేను ప్రారంభించిన స్పీకర్ తమ్మినేని సీతారాం

సరుబుజ్జిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుచ్చిన గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధ్యపడుతుందని శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం తెలిపారు. మండలంలోని రొట్టవలస గ్రామసచివాలయం, రైతుభరోసా కేంద్రాలకు శనివారం స్పీకర్ తమ్మినేని ప్రారంభించారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పథంలో ఉంచేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని వెల్లడించారు. ఆర్బీకేల ద్వారా రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు అందజేస్తున్నామన్నారు.

ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ జి.వి.శివానందమూర్తి, పార్టీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మూడడ్ల రమణ, కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ కొవిలాపు చంద్రశేఖర్, స్థానిక సర్పంచ్ మూడడ్ల భద్రమ్మ, పార్టీ సీనియర్ నేత కుసుమంచి హరీష్, ఎంపీడీఓ పీవీ మురళీమోహనకుమార్, అగ్రికల్చర్ ఏడీ బి.రాజగోపాలరావు పాల్గొన్నారు.

తరల్‌తో విద్యా ప్రమాణాలు మెరుగు



విద్యాప్రమాణాలను పరీక్షిస్తున్న హెచ్‌ఎం తిరుమలరావు

కొత్తూరు: ప్రభుత్వ పాఠశాలల్లో వెనుకబడి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న తరల్ కార్యక్రమం ద్వారా విద్యాప్రమాణాలు మరింత పెరుగుతాయని కడుము జెడ్పీహెచ్ స్కూల్ హెచ్‌ఎం గొర్లె తిరుమలరావు అన్నారు. కడుము జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాదికి సంబంధించి తరల్ మొదటి విడత కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. పరీక్షల్లో వచ్చిన మార్క్‌ల ఆధారంగ మూడు దశలుగా విద్యార్థులను విభజిస్తామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా చతుర్విద ప్రక్రియను అమలు చేస్తామన్నారు. తరల్ కార్యక్రమంలో 3, 4, 5వ తరగతి విద్యార్థులకు తెలుగు, లెక్కలు సబ్‌జెక్ట్‌లు బోధించడం జరుగుతుందన్నారు. ఈ రెండు సబ్జెక్టుల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిస్తే విద్యాప్రమాణాలు మెరుగుపడినట్లు అవుతుందన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, తరల్ కార్యక్రమం బోధన ద్వారా శిక్షణ పొందిన ప్రసాదరావు, సత్యనారాయణ, గేదెల వెంకటరమణ పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

● ఎమ్మెల్యే రెడ్డిశాంతి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే రెడ్డిశాంతి అన్నారు. మండలంలోని కల్లటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. అధికారులు, గ్రామ వలంటీర్లు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా అర్హులకు అందిన లబ్ధిని వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మీసాల వెంకట రామకృష్ణ, జగనన్న సురక్ష మండల ఇన్‌చార్జి, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, సర్పంచ్ లావేటి లీలావతి, ఉప సర్పంచ్ జి.లక్ష్మి, ఎంపీటీసీ వి.చిన్నారావు, సచివాలయ కన్వీనర్ పి.మన్మథరావు. పీఏసీఎస్ డైరెక్టర్ ఎ.భాస్కరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లు కృష్ణారావు రెడ్డి, జగదీశ్వరరావు, నక్క కన్నబాబు, లుకలాపు ప్రసాద్, మీసాల శంకరరావు, కె.తవుడు, నక్క ఆనందరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రగతి బాట

● స్పీకర్ తమ్మినేని సీతారాం



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: నవరత్నాలు అమలు చేయడంతో మన రాష్ట్రం ప్రగతి బాటలో ఉందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో మెట్టక్కివలస గల 9వ వార్డు అమ్మానగర్, మార్కెట్ వీధి, మెయిన్‌రోడ్డు ప్రాంతాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. అధికారులు, సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి ఈ నాలుగేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన లబ్ధిని వివరిస్తూ.. వారి సమస్యలు తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, సచివాలయాల కోఆర్డినేటర్ ఎ.ఉమామహేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పొడుగు శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆమదాలవలసే లక్ష్యం

ఆమదాలవలస: ఆరోగ్య ఆమదాలవలస నిర్మాణమే తన ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస పట్టణానికి సమీపంలో ఉన్న జొన్నవలస సీహెచ్‌సీని త్వరలో మున్సిపల్ కార్యాలయం పక్క ఉన్న వంశధార గెస్ట్ హౌస్‌లోకి తరలించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నిర్మాణంలో ఉన్న నూతన సీహెచ్‌సీ భవన పనులను శనివారం పరిశీలించారు. సామాన్యులకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృఢ సంకల్పమన్నారు. ఆమదాలవలస పట్టణంలో ఐదెకరాల 30 సెంట్ల విస్తీర్ణంలో సీహెచ్‌సీని నిర్మించేందుకు ప్రభుత్వానికి నివేదించగా అంగీకరించిందన్నారు. ఇందుకు అవసరమయ్యే నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. భవనాల ఆధునీకరణ, కొత్త భవన నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఇంజినీరింగ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● డిప్యూటీ డీఎంహెచ్‌ఓ లక్ష్మీతులసి



వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

పోలాకి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ లక్ష్మీతులసి అన్నారు. గుప్పెడుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సత్రవుపేట గ్రామంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంప్‌ను శనివారం సందర్శించారు. శిబిరంలో ఉన్న రోగులతో మాట్లాడారు. అనంతరం వైద్యాధికారి చందన, ఇతర సిబ్బందికి సూచనలు చేశారు. వైద్య సేవలన్నీ ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. పీహెచ్‌సీ పరిధిలో కంటికలక, విషజ్వరాల తీవ్రత తదితర అంశాలపై వివరణ కోరారు. సిబ్బందిని ఎప్పటికప్పుడు అలెర్ట్ చేయాలన్నారు. డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వి.సురేష్‌కుమార్, సీహెచ్‌ఓ దివ్య, ఏఎన్ఎం ఈశ్వరమ్మ, హెచ్‌ఏ రామకృష్ణ, 104 సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

11 మంది జూదరుల అరెస్టు

పొందూరు: మండలంలోని బొడ్డేపల్లి గ్రామంలో జూదం ఆడుతున్న 11 మందిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై ఎస్.లక్ష్మణరావు తెలిపారు. గ్రామ సమీపంలో జూదం ఆడుతున్నట్లు సమాచారం మేరకు శనివారం తన సిబ్బందితో దాడిచేశామన్నారు. వారి నుంచి రూ.13,680 స్వాధీనం చేసుకున్నామన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం



మెట్టూరులో పీహెచ్‌సీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

● ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: ప్రజలకు మెరుగైన వైద్యం అందిచడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని మెట్టూరులో నిర్మించిన పీహెచ్‌సీని శనివారం ప్రారంభించారు. సర్పంచ్ మొజ్జాడ రుక్మిణమ్మ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య రంగంలో సీఎం జగన్ పెనుమార్పులు తీసుకువచ్చినట్లు చెప్పారు. గ్రామ స్థాయిలోనే కర్పొరేట్‌కు ధీటుగా వైద్యం అందుతుందన్నారు. వెల్‌నెస్ సెంటర్ల ద్వారా సకాలంలో వైద్యం అందజేస్తున్నట్లు తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటి వద్దకే వైద్యులు వచ్చి వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ ఆస్పత్రులను అభివృద్ధి చేశామన్నారు. మెట్టూరు ఆస్పత్రికి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. డీఎంహెచ్‌వో బొడ్డేపల్లి మీనాక్షి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ జనాభా ఉన్న పీహెచ్‌సీల్లో మెట్టూరు ఒకటన్నారు. ఉప సర్పంచ్ ఎం.క్రపాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు సారిపల్లి ప్రసాదరావు, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, వైద్యాధికారులు శ్రీలత, రాంబాబు, తేజేశ్వరి, మౌనిక, రామకృష్ణ, ఈఓ బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని బమ్మిడి గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్షలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ బాధ్యతగా చేపట్టండి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆర్‌ఓ జయదేవి, తహసీల్దార్, బీఎల్‌ఓలు

నరసన్నపేట: ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణపై ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిబంధనలు విధిగా పాటించాలని, ఈ విషయంలో బీఎల్‌ఓలు అశ్రద్ధ చూపవద్దని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నరసన్నపేట ఆర్‌ఓ జయదేవి, తహసీల్దార్ ఎ.సింహాచలం, బీఎల్‌ఓలకు కలెక్టర్ శనివారం పలు సూచనలు చేశారు. ఓటర్ల జాబితాలో తప్పులు సవరించాని, ఓటర్ల నమోదు ప్రక్రియ సజావుగా నిర్వహించాలన్నారు. ఈ నెల 21 నుంచి ఇంటింటా ఓటర్ల సర్వే బాధ్యతగా చేపట్టాలన్నారు. రెండు చోట్ల ఓట్లు ఉంటే ఒకచోట తొలగించాలన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో జరుగుతున్న స్వచ్ఛీకరణపై ఆర్‌ఓ జయదేవి కలెక్టర్‌కు వివరించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

పాతపట్నం: రొంపివలస జెడ్పీహెచ్‌ఎస్‌లో ఇండాస్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయిలో ప్రతిభా పరీక్షలను శనివారం నిర్వహించారు. ఇందులో విజేతలుగా మోహిత్ కుమార్ (రొంపివలస హైస్కూల్), మానస (కొరసవాడ హైస్కూల్) ప్రథమ, జ్యోత్స్నశ్రీ (కిట్టాలపాడు హైస్కూల్), అశ్విన్ (పెద్దసీది హైస్కూల్) ద్వితీయ, అఖిల్ (ఏపీ మోడల్ స్కూల్) తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి రొంపివలస హెచ్‌ఎం ఎస్.కుమారస్వామి సర్టిఫికెట్లు అందజేశారు. నిర్వాహకులు హేమసుందర్, రమణ, సంతోష్ నగదు, స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.

ఆర్థికసాయం అందజేత

పొందూరు: గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న లైదాం గ్రామానికి చెందిన లుట్ట సింహాద్రికి జనసేన కార్యకర్తలు రూ.11 వేలను అందజేశారు. ఆమదాలవలస నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి పేడాడ రామ్మోహన్, ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పీఎంఈజీపీ ఇంటర్వ్యూలు రేపు

కొత్తూరు: మండలం మహిళా సమాఖ్యలో పీఎంఈజీపీ, పీఎంఈఎంఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 17న పాతపట్నం ఎంఎంఎస్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. కొత్తూరు ఏపీఎం టి.త్రినాథమ్మ శనివారం తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకువెళ్లాలన్నారు.